# ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-1 20, ఫిబ్రవరి, 2015

పోలీస్ శాఖలో 3620 మంది కానిస్టేబుల్ డ్రైవర్ల నియామకానికి ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు అనుమతి ఇచ్చారు. సచివాలయంలో శుక్రవారం డిజిపి అనురాగ్ శర్మ, నగర పోలీస్ కమీషనర్ మహేందర్‌రెడ్డిలు ముఖ్యమంత్రిని కలుసుకుని కానిస్టేబుల్ డ్రైవర్‌ల నియామకానికి సంబంధించి ఇచ్చిన ప్రతిపాదనలను ముఖ్యమంత్రి యధావిధిగా ఆమోదించారు. నగరంలో ఇటీవలే కొత్తగా వాహనాలు కూడా సమకూర్చామని, ఇప్పుడు డ్రైవర్లను కూడా అవసరమైన మేరకు అందిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి పోలీస్ శాఖ పరంగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, వాటి అమలును కూడా ముఖ్యమంత్రి ఈ సందర్భంగా సమీక్షించారు. మహిళల భద్రత కోసం ఏర్పాటు చేసిన షీ టీమ్స్ అధ్భుతంగా పనిచేస్తున్నాయని ముఖ్యమంత్రి అభినందించారు. వరంగల్, కరీంనగర్, ఖమ్మం, నిజామాబాద్, రామగుండంలో కూడా షీ టీమ్స్‌ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వరంగల్ పోలీస్ కమీషనరేట్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నందున అవసరమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. నగరంలో పేకాట క్లబ్బులను మూసి వేసిన విషయంలో పోలీసుల పనితీరు పట్ల సాధారణ ప్రజలు కూడా సంతృప్తిగా ఉన్నారని, మట్కా సెంటర్లను కూడా ఎట్టి పరిస్థితుల్లో నడవనీయవద్దని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఛైన్ స్నాచర్లు, రౌడి షీటర్ల పట్ల కఠినంగా వ్యవహరించాలని ప్పారు. పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదుల స్వీకరణ, దర్యాప్తు కోసం తెచ్చిన సంస్కరణలను ముఖ్యమంతి అభినందించారు. తెలంగాణ పోలీసులు అన్ని విషయాల్లో దేశానికే ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.

---

సిపిఆర్ఓ టు సిఎం